Read & Realise

Madhava Divya Dham

# "శా – క " అక్షర మహిమ

రచన :-

స్వామి హంసానంద

## శ్రీ కృష్ణానంద స్వాములవారి

## జన్మ శత జయంతి కుసుమము–12

**MADHAVA DIVYA DHAM**

**TAVEREKERE, BENGALURU (South)**

# విశ్వ ప్రార్థన

ఓ పూజ్యప్రభూ!  క్షమాపరిపూర్ణా! ప్రేమమయా!

నీకు నమస్కృతులు, సాష్టాంగ ప్రణామములు.

నీవు సచ్చిదానందుడవు, సర్వాంతర్యామివి,

సర్వశక్తిమయుడవు , సర్వజ్ఞుడవు,

సర్వజీవ హృదయాంతర్వాసివి.

కరుణార్ద్ర హృదయము, సమదృష్టి,

స్థిరమనస్సు, భక్తి విశ్వాస జ్ఞానములను

మాకు ప్రసాదించుము. ఆకర్షణల నణగ

ద్రొక్కి చిత్తవృత్తుల నరికట్టుటకు

మాకు వలయు అంతరాధ్యాత్మిక శక్తి నొసంగుము.
కామ, క్రోధ, లోభ, మోహ ద్వేషముల బారి
నుండి మమ్ము తప్పింపుము.
మాహృదయ ఫలకములను సద్గుణములతో నింపి వేయుము.
ఈ సర్వనామ రూపములలో నిన్ను తిలకింపనిమ్ము.
ఈసర్వనామ రూపములలో నిన్ను సేవింపనిమ్ము.
నిన్ను సదాస్మరించు కొననిమ్ము.
నీ లీలలను సదాగానము చేయనిమ్ము.
నీ నామము సదా మాపెదవులపై నుండనిమ్ము.
నీలో సదా మమ్ము వసింపనిమ్ము.

-- స్వామి శివానంద

# "ఔ - క " అక్షర మహిమ

రచన :- స్వామి హంసానంద

ప్రథమ ముద్రణ : ఏప్రిల్, 2022

ప్రతులు : 500

(ఉచిత వితరణార్థము)

ముద్రణ స్థలము: శ్రీ చక్ర ప్రింటర్స్

తాటిపాక

వెల : మోక్షకాంక్ష

ప్రచురణ : MADHAVA DIVYA DHAM

TAVEREKERE, BENGALURU (South)

ఈ పుస్తకము

డాక్టర్ **ఇందిర** గారి

ధార్మిక ద్రవ్య దానముచే ముద్రింపబడినది.

# "ఔ - క " అక్షర మహిమ

ఈ పుస్తకము


## పూజ్యపాద శ్రీకృష్ణానంద స్వాములవారి


జన్మశతాబ్ది (25 -4-2022)

శుభసందర్భమునందు

శ్రీవారి చరణ కమలములయందొక

పూజా పుష్పముగా సమర్పింపబడినది.





1

ఔచిత్యమున్నదా మీకు,
ఉపనిషత్ గ్రంథ
పఠనమునకు? ఐతే వాటిని
గురువుగారి వద్ద
అభ్యసించండి.

## 2

ఔత్సుక్యమున్నప్పుడు

దేనినైనను, సాధింప వచ్చును.




3

ఔదార్యము కలవాడు


అందఱి యందును

రాణించును.



4

ఔదా సీన్యము కలవాడు
దేనిని కూడా సాధింపజాలడు.




# 5

ఔన్నత్యము మనుజుని

ఆధ్యాత్మిక ప్రగతిని

సూచించును.




6

ఔరా! ఈ ప్రపంచమును

సృష్టించిన వాని జాడను

ఈ  జన్మలోనే తెలిసికొనరాదా?




7

ఔరస పుత్రులము

మనమంతా దేవుని

సామ్రాజ్యమునకు.




8

ఔ రా రా! ఏమి

విచిత్ర మీ ప్రకృతి

యొక్క లీలా విలాసము?



9

ఔషధ మీ మానవ

జన్మ తరించుటకు

భగవన్నామము.



10

ఔష్ణముగల భోజనమును
భుజించుటచే దేహము
ఆరోగ్యముగా నుండును.



11

ఔచితియె యున్నవాడెప్డునర్హ
మయిన। గౌరవమ్మును
బడవిని గనుచునుండు
సర్వజనులును పూజింప
సంతతమును। దండిదౌ
కీర్తినార్జించుచుండు వేమా!




12

ఔనటంచు నొక్కడాడిన
మాటకు। కాదటంచు పలుక
క్షణము పట్టు। దాని
నిలువదీయ తాతలు దిగవలె।
విశ్వదాభిరామ వినురవేమా!



13

ఔన నంగవచ్చునైనది కానిది।
యన్యుడెదుట నుండి
యడుగడేని,
నిలిచియడుగువాడు
కలిగిన గెలువడు।
విశ్వదాభిరామ వినురవేమా!



## 14

ఔను, వేమన సెప్పిన ఆత్మబోధ।

తెలియనేరని యజ్ఞానిదే

బెలెల్ల తలనుబాసిన

వెండ్రుకవలెను జూడ।


భుక్తి - ముక్తులుగానరు

భువిని వేమా!




15

ఔదల దాల్చుట అనగా :-
అంగీకరించుట,
బుర్రాడించుట,
మొహరు వేయుట.
ఔరు సౌరగు అనగా:-
కకా వికలమయి పోవు,
చింపిన విస్తరగు,
సొట్టలు పిట్టలు అగు.



16

ఔర ఎంతవారలల్లరి
మానవుల్। ప్రభువునైన గేలి
పఱతురెన్న తా తెగించువాడు
దండియౌ భువిలోన।
విశ్వదాభిరామ వినురవేమా!



## 17

ఔరసుండె నీకు
వారసుడగు గాక।
వేశ్యయందు బుట్టి విధవ
కొడుకు। నీవు పోయినపుడు
నీరైన వదలునే?
విశ్వదాభిరామ వినురవేమా!




18

ఔషధం జాహ్నవీ తోయం,
వైద్యో నారాయణో హరిః ॥
"గంగా జలమే! మందు.
పాపములను పోగొట్టు
నట్టి నారాయణుడే !
వైద్యుడ"ని దీని భావము.



19

ఔనప్ప అనగా :-
దృఢ నిశ్శయము లేనివాడు, చిల్లిగవ్వకు కూడా కొరగాని వాడు, దద్దమ్మ. ఔపోసనపట్టు అనగా :- కంఠోపాఠంచేయు, అనుభవము కలిగిఉండు, రాటుదేలు




20

ఔరబ్రా సన కప్త

బాహ్యా సమయే।

ఔదార్య చింతామణే ॥






21

ఔశీర గ్రహాగీత
సంశ్రయ జనే।
ఔపాధికా గ్రాన్వయే ॥



22

ఔమా కాంత పదం
పరం వితరమే ।
ఔహోయి తుభ్యం నమః ॥




23

ఔన్నత్యం ముహురేతి యేన
సమహాన్  మేనా సఖిస్సాను
మాన్కంపాతీర విహారిణా ।
సుకృతినస్తే నైవ
ధామ్నావయమ్ ॥




24

ఔదార్యము కలవారు
ప్రపంచములోని ప్రజలచే
ప్రస్తుతింప బడుదురు.



25

కక్ష వలన ఏదియు
ఏమాత్రమున్నూ
సాధింపబడదు.



26

కంకణము కట్టుకొని
కార్యము నొనర్చువాడు
విజయమును సాధించి
తీరును.




27

కంకర రాళ్ళచే

గృహ నిర్మాణము

సవ్యముగా జరుగును.




28

కంగారు పడుటచే

సక్రమ కార్యము


అక్రమ కార్యముగా మారును.




29

కచేరిలో కూర్చుండు
వాడు న్యాయమును
చెప్ప వలసి యుండును.

30



కచ్చితంగా చెప్పనప్పుడు
ముందు వెనుకలను
ఆలోచింపవలయును.



31

కచ్ఛపము అంటే కూర్మము.
కూర్మము విష్ణువు యొక్క
దశావతారములలో ఒకటి.



32


కజ్జలం అంటే కాటుక.
ఇది కంటికి అందమును,
దేహమునకు ఆరోగ్యమును
చేకూర్చును.



33


కంచము భోజనము

చేయుటకు ఉపయోగపడును.



34

కంచర గాడిద అంటే
గుఱ్ఱానికీ - గాడిదకూ పుట్టిన
సంకర జాతి జంతువు.



35

"కంచి" కామాక్షి

దేవికి సుప్రసిద్ధ మైన స్థలము.




36

"కంచు" మ్రోగునట్లు

కనకంబు మ్రోగునా ?

విశ్వదాభి రామ వినురవేమా !




37

"కంచు" అంటే

రాగీ - తగరమూ

కలిసిన లోహమునకు పేరు.



38

"కంచుకము" అంటే


పాము విడిచి పెట్టిన

కుబుసము.



39

కంజాక్షునకు గాని కాయంబు
కాయమే? కదలిపోయెడి
కొయ్యబండి గాక!



40

కటకట పడుటచే
జీవితము వికటముగా
మారును.

41

"కరుణానిధి" యనునది

శ్రీ మాధవానంద

స్వాములవారి

పూర్వాశ్రమ నామధేయము.




42

కటాక్షం దేవునిదై


యున్నప్పడు కష్టాలన్నీ

వైదొలగి పోవును.



43

కటిక చీకటిలో కూడా
దేవుని ప్రకాశము సూక్ష్మ
రూపము నందుండును.




44

కటుత్రయం అంటే

సొంటి - పిప్పిలి - మిరియాలు

ఈ మూడింటి మిశ్రమము.




**45**

కట్టకడకు సముద్రమునందు పడుటయే! నదులన్నింటి ప్రయాణమునకు పర్యవసానము.



46

కట్టడం ఇల్లు ఎట్లో అందరికీ తెలియును. కాని కట్టడం దేహ మెట్లో ఎవ్వరికీ తెలియదు.



47

కట్టివేయుము వట్టి మాటలను. కష్టపడుము కర్మము తీరుటకు.



48

మిన్నుకట్టుము ఇల్లు,

చేపట్టుము ధర్మము.

ముట్టు కొనుము




49

కట్టు కథలను వినకుము.

కంగారు పడకుము.

మెట్టు తర్వాత మెట్టు ఎక్కుము.



50

కట్టు కొన్న భార్యను
నెట్టి వేయుటచే
జీవితము పట్టు తప్పను.



51

కట్టు దిట్టము కల జీవితము
కట్ట కడకు తన
ధ్యేయమును సాధించి తీరును.




52

కట్టె కాలిపోవును, కాయము

కూడా కాలి పోవును.


కాని ఈ కాయము

నందున్నదేదో, అది కాలిపోదు.



## 53

కట్నం తీసుకొన్న అల్లుడు
కట్టుబాటు లేకుండా
నడచినచో, కష్టముల
నెదుర్కొన వలసి యుండును.



54

కఠిన చర్యలచే  కష్టముల
నెదుర్కొనుచు ధర్మ
మార్గమునందు
నడచు చుండును.



55


కలిమిలేములు

కావడి కుండలు.

కల్పవృక్షము, కామధేనువు,

చింతామణి అనునవి

కోరిన కోరికలను తీర్చును.



56

కన్నయ్యను విడువ నేల?

కన్ను మిన్నుగానక జీవింపనేల?

కడగండ్లను బడయనేల?




57

కన్నయ్యను విడువకుము.
కన్నయ్యతప్ప కడతేర్చు నట్టి
వారెవ్వరూ లేరీ జగత్తులో.



58

కడప పై కూర్చొని
నరసింహుడు హిరణ్యాక్షుని
గోళ్ళతో చీల్చి చంపి వేసెను.




59


కడుపు నిండ తవుడు
గంపలో బెట్టక చన్నుముట్ట
నీదు తన్నుబర్రె వారకాంత
విటుని వలచునా యూరక?
విశ్వదాభి రామ వినురవేమా !



60


కడాయిలో మరుగు చున్న
నూనెలో వేయబడిన
ప్రహ్లాదుని ఆనాడు
నారాయణుడు రక్షించెను.






61

కడాయిలో మరుగు చున్న
నూనెలో వేయబడిన ప్రహ్లాదుని
ఆనాడు నారాయణుడు
రక్షించెను.




62

కడుపులో నున్న బాలునికి
ఆనాడు నారదుడు నారాయణ
మంత్రోపదేశము నొనర్చెను.




63

కష్టముల నిచ్చువాడు,
కయ్యమునకు కాలుదువ్వు
వాడు కలుగ నేటికి?
తల్లుల కడుపుచేటు !




64

కణం నష్టే కుతో ధనం?
క్షణం నష్టే కుతో విద్యా?
క్షణశః కణశః చైవ
విద్యామర్థంచ సాధయేత్.



65

కణాదుడు వైశేషిక సూత్ర
కర్త యైన ఒక ఋషి. అతడు
ఉటాక మహర్షియొక్క పుత్రుడు.



66

కంటక భక్షకం అంటే
ఒంటె. అది కేవలము
ముళ్లను మాత్రమే!
తిని జీవించును.




67

కంటతడి పెట్టుకొనుట
లోకంలో  సహజము.
కాని లోకేశుని కొఱకై
కంటతడి పెట్టుకొను
వారెవ్వరును లేరు.



68

కంటి తుడుపు చర్య
హృదయమునకు
సంబంధించినది కాదు.



69

కంట్లో కారం చల్లువాడు
ఇంటిలో ఉన్నవారందరికి
దూరమగును.

70



కంఠతా పట్టడం మంచిదే!


కాని వైకుంఠం వెళ్ళడానికి

ఇది పనికి రాదు.



71

కంఠపాశం వేసి ఈ లోకం
నుండి పరలోకమునకు
జీవులను  తీసుకొని
పోవుదురు యమదూతలు.



72

కంఠంలో విషమును

ధరించిన శివుడు

గరళ కంఠుడని చెప్పబడును.



73

కండ కావరమున్న వానికి

కన్నులు కానరావు.

అట్టి వానికి కొండంత

గర్వముండును.




74

"కణ్వుడు" ఒక మహర్షి,

ఆయన శకుంతల యొక్క

పెంపుడు తండ్రి.



75

కత్తిసాము నేర్చుకున్నాడు
చిన్నప్పుడు కుప్పస్వామి
ఒక అస్పృశ్యుని నుండి.



76

కత్తి పీటలు కూరలు

తరగడము కొఱకు

ఉపయోగపడును.



77

కత్తి మీద సాము వంటిది
ఆధ్యాత్మిక జీవితమని
తెలుసుకొనుము.




78

కథ కంచెకు పోయెను.

మనుమడు ఇంటికి పోయెను.

మరణించిన మనుజుడు

మంటికి పోయెను.



79

కథా నాయకుడు

శ్రీ రాముడు, రామాయణ

మహా కావ్యంలో.



80

కద్రువ కశ్యపుడి

భార్య. ఈమె నాగ

మాతయని చెప్పబడును.

**81**

కటిక మూర్ఖుల క్రొవ్వు
కరగ జేసెడు నవ్వు
పాప చల్లని నవ్వు
ఓ కూనలమ్మ !




82

కనక వర్షము
కురిపించినాడా నాడు
శ్రీ శంకరాచార్యులవారు
ఒక బీద పడతి
ఇంటి ముందర.



83

కనఖల్ లో దక్ష యజ్ఞము
న కెదురుగా శ్రీఆనందమాయి
గారి సమాధి మందిర మున్నది.



84

కనికరము లేని వాడు


ఆధ్యాత్మిక జీవితమును

గడుపజాలడు.



85

కనీసము మంచి
పనులను చేయుట
మనుజులందఱి కర్తవ్యము.




86

కందగడ్డను ఉడకబెట్టి

పొర తీసితిన్నచో,

మధురముగా నుండును.



87


కందుడనగా :- స్కందుడు.

స్కందుడనగా:-

కుమారస్వామి.

శివుని పుత్రుడే!

కుమారస్వామి.



88

కన్నకొడుకనగా:-

అగ్ని సాక్షిగా


వివాహమాడిన భార్యకు

పుట్టిన పుత్రుడు.




89

కన్న తల్లి ప్రేమతో
పెట్టిన అన్నము మరే
తల్లియు పెట్టజాలదు.



90

కన్నయ్యను కన్నది
దేవకీదేవి. ఇక పెంచినది
యశోదాదేవి.



91


కన్నుమిన్ను తెలియకుండా

ప్రవర్తించుటచే

అష్ట విధములగు

కష్టముల ననుభవింపవలసి

వచ్చును.



92


కన్యాకుమారి అనగా:-

దుర్గాదేవి. ఇది దక్షిణభారత

దేశమునకడుగు

భాగమునందున్న

ఒక ప్రసిద్ధ దేవాలయము.



93

కపటనాటక మాడుటచే

నీ జీవిత నాటకము

చిటపట యగును.



94

కపిలుడు అనగా:-

సాంఖ్యయోగ ప్రవర్తకుడైన ఒక ముని.




95

కమండలమనగా:-

సన్న్యాసి ఉపయోగించే

ఒక కొమ్ము ఉన్న జలపాత్ర.




96

కమలాక్షి అనగా:-

కమలముల వంటి కన్నులు

గల లక్ష్మీదేవి.



97

కరచాలనం చేయడ మనగా :-


తన సంతోషమును

వెలిబుచ్చుట.



98


కరతల భిక్ష – తరుల
వాసము సన్యాసులకు
ఉత్తమ లక్షణము.



99

కరతలామలక మనగా:-

చేతిలోని ఉసిరిక పండు వలె సులభంగా అర్థమయ్యే విధానము.



100

కరతాళ ధ్వనులు చేసి
నప్పుడు హృదయములో
సంతోషముప్పొంగును.



ఓం తత్ సత్
ఓం శాంతిః శాంతిః శాంతిః